పాలకొల్లి కృష్ణ

మనసు ఎదుగుదలకు మనిషి ఎదుగుదలకు
సంబంధం ఉందా?
లేదా? అన్న ప్రశ్నకు
ఏ మనసు జవాబిస్తుంది
ఏ మనిషి జవాబిస్తాడు

# ఎదగని మనసులు

కృష్ణారావు తలవంచుకుని కూర్చున్నాడు. వాడి గుండెల్లనే రోషం కట్టలు తెంచుకుని ప్రవహిస్తోంది.

గుర్తుతెలియని దుండగులు ఎవరో కొరడాలతో అతని ఒళ్లంతా హూనం చేస్తున్నట్లు అన్పించింది.

రోహిణీకార్తి మండుటెండలో నగ్నపాదాలతో ఇసుకతిన్నెలమీద నడుస్తున్న వాడిలా విలవిలాడిపోయేడు.

వాడిచుట్టూ పదిమంది కుర్రాళ్లు గుండ్రంగా తిరుగుతూ, చప్పట్లు చరుస్తూ గేలచేస్తూ ఆట పట్టిస్తున్నారు.

"పొట్టి బుడంకాయ్..పొయ్యిలో వంకాయ్..'
నక్కదోసకాయ్..నారింజకాయ్.."

నెమ్మదిగా తలెత్తాడు. అతనికళ్ళంతా తడి. గుండెలోముల్లు గుచ్చుకున్నపుడు కళ్లు చెమ్మగిల్లడం సహజమే మరి!

"ఒరేయ్..నన్ను ..అలా అనకండిరా.."అన్నాడు బ్రతిమాలుతూ

అతని మాటలు ఎవరూ పట్టించుకోలేదు మళ్ళీ ఆటపాట.

"నాకు కోపం వస్తోంది.."అన్నాడు గట్టిగా

"కోపం వస్తే ఏంచేస్తావురా..మమ్మల్ని కొడతావా..అంతధైర్యంవుందా నీకు?..గట్టిగా గాలివీస్తే పడిపోయేంత అర్భకుడివి. ." అన్నాడు వాళ్లలో ఒకడు.

"అవును...అవును.."అంటూ మిగతా వాళ్లు వంతపాడేరు.

"ఛీ..వీళ్లు స్నేహితులు కాదు..శతృవులు.."అనుకున్నాడు కృష్ణారావు.

తనను బలిచెయ్యొవద్దని మేకపిల్ల కోరుకుంటే కసాయివాడు వింటాడా?

తనశీలాన్ని హరించవద్దని అబల చేతులెత్తిమొక్కితే రౌడీవెధవ ఆమాటలు మన్నించి ఆమెను కనికరిస్తాడా??

'దుష్టులకు ధూరంగా వుండటం మంచిది ..'అనుకున్నాడు కృష్ణారావు

పిల్లలగోల మాత్రం యధాప్రకారం కొనసాగుతోంది.

అందుకే అక్కడ్నుంచి నెమ్మదిగా కదిలాడు.

వర్ణించనలవికాని రీతిలో అతని మెదడులో బాధాతరంగాలు ఘోషపెడుతున్నాయి.

దూరంగా ఒకపొన్నచెట్టు క్రింద తిన్నె మీద కూర్చున్నాడు.

ఆలోచిస్తూవుండిపోయేడు.

వాడు చాలాపొట్టిగా వుంటాడు. వాడిని చూస్తే ఎవ్వరూ అయిదోక్లాసు చదువుతున్నాడని అనుకోరు. అందుకే ప్రతిఒక్కడూ వాడిని పొట్టివాడు అని చెప్పి గేలిచేస్తుంటారు. ఆ మాటలు విన్నప్పుడల్లా వాడికళ్లో నీళ్లు తిరుగుతాయి. అందుకే ఆరకంగా తనను ఏడ్పించవద్దని బ్రతిమాలుకుంటాడు. ఎవ్వరూ వాడిమాటలు పట్టించుకోరు సరికదా మరింతగా వాడిని ఏడిపిస్తారు.

తనను బలిచెయ్యొవద్దు? మేక కసాయివాడితో మొరపెట్టుకున్నంత మాత్రాన ఆ కసాయివాడి గుండె కరుకుతనం తగ్గుతుందా? కృష్ణారావు కళ్ళల్లో నీళ్లు తిరుగుతుంటే ఏదో పైశాచిక ఆనందం పొందుతారు ఆ మిత్రులు.

'అవును..నేను పొట్టిగా వుంటాను. అందులో తప్పు ఏముంది?..పొడుగు పెరగాలని నాకూవుంది కనీ అలా పెరగటం నాచేతిలో లేదుకదా...మరి నన్ను వీళ్లంతా ఎందుకు ఇలా ఏడిపిస్తారు?'... అని బాధపడుతూవుంటాడు.

ఆకతాయి గుంపుమళ్లీ వాడిని సమీపించింది.

వాళ్లు కృష్ణారావుని విడిచిపెట్ట దల్చుకోలేదు కాబోలు...

"ఒరేయ్..పొట్టోడుపొన్నచెట్టుక్రింద కూర్చున్నాడురా.."

అప్పుడే ఒకపొన్నకాయ రాలివాడి భుజం మీదపడింది.

'హూ..ఈ పొన్నకాయికు కూడా నేనంటే లోకువే..'అనుకున్నాడు. ఆ పొన్నకాయ చేతిలోకి తీసుకున్నాడు.

"పొన్నచెట్టు తిన్నెమీద పొట్టోడు...
చేతిలోన పొన్నకాయ పొట్టోడు.."

అంటూ పాటకట్టి రాగయుక్తంగా పాడసాగేరు ఆగుంపంతా.

చేతిలోని పొన్నకాయ బలంగా విసిరేడు గుంపుమీదికి. ఒకడికి ఆకాయ గట్టిగా తగిలింది.

"అబ్బా.."అంటూ అరిచేడు కాయ తగిలిన వాడు.

"పట్టుకోండి వాడిని.."అన్నారు ఎవరో.

నలుగురూ కలిసి తనను పట్టుకుని ?ద తారన్న భయం కలిగింది వాడికి.

అందుకే లేచి వేగంగా పరుగుతీశాడు.

అలా చాలాదూరం పరుగుతీసి వెనక్కి చూశాడు. ఆ గుంపులో ఎవ్వరూలేరు ...ర?వ క్కగా ఆగి, ఆయాసం తీర్చుకున్నాడు.

చొక్కా అంచులతో ముఖంనిండా ?రిన చెమట తుడుచుకున్నాడు.

ఎదురుగా చూశాడు. గుడి...అంజనేయస్వామిగుడి అది.

మెల్లిగా నడిచి గుడిలోకి వెళ్లాడు.

అంజనేయస్వామి విగ్రహం నిండుగా ప్రకాశిస్తోంది.

కళ్లుమూసుకుని భక్తిగా చేతులు జోడించాడు.

కృష్ణారావుకి వాళ్ల బామ్మచెప్పిన రామాయణం కథ గుర్తు వచ్చింది. హనుమంతుడు కామరూపుడట. అవసరం బట్టి కొండంత పెద్దగా శరీరం పెంచగలడట. చిటికెన వేలంత కూడా అయిపోగలడట.

"అంజనేయా...ప్రతిరోజూనీ గుడికి వచ్చి నమస్కారం పెడతాను. కొండంతగా కాపోయినా బోలెడు ఎత్తు పెరిగిపోయేలా చెయ్యిస్వామీ...నీకు చేతనైన విద్యపూర్తి గా కాకపోయినా కొంతయినా నాకు ప్రసాదించు తండ్రీ..." అని ప్రార్థించాడు.

ఆరాత్రి వాడికొక చిత్రమైన కలవచ్చింది. ఆ కలలో వాడు పది అడుగుల పొడవు ఉన్నాడు. అతని ముఖంలోకి చూసి మాట్లాడుకోవాలనుకున్న వాళ్లందరూ తలపైకి ఎత్తి మాట్లాడవల్సివస్తోంది. ప్రపంచంలో అతను ఒక్కడే అంతపొడుగు కావడంతో అతని పేరు 'గిన్నిస్ బుక్'లో చోటుచేసుకుంది. బాస్కెట్ బాల్ ఆటలో ప్రపంచ ఛాంపియన్ అయిపోయేడు. వాడి అనందానికి అవధులు లేకపోయాయి.

కిటికీలోంచి వెలుగురేఖలు ప్రసరించి వాడిని నిద్రలేపాయి. జరిగినదంతా కల అని గ్రహించగానే బోలెడు నీరసం వచ్చింది. అయినా ఏదో ఆశతో మంచం దిగి నిలువుటద్దం ముందు నిలబడి తనను తాను పరీక్షగా చూసుకున్నాడు. ఉహూ...తను పొడుగు పెరగలేదు...అంజనేయస్వామి తన మొరవినలేదు. ముఖం కడుక్కుని పాలుతాగేడు.

అతని తండ్రి గంభీరమూర్తి హాల్లో పేపరు చదువుకుంటున్నాడు.

"ఒరే...కృష్ణా... పడకగది అల్మారాలో బిస్కట్ పెట్టివుంది...తినుకురా..." అన్నాడు తండ్రి.

...లోపలకు వెళ్లాడు కృష్ణారావు. బిస్కట్ పెట్టె అల్మారా పైరలోవుంది. వాడికి అందదు.

"నాకు అందటంలేదు...పైన వుంది..." అన్నాడు తిరిగివచ్చి.



కొడుకు వైపు చిరాగ్గా చూసేడు గంభీరమూర్తి.

పొట్టివెధవా... ఒక్కపని కూడా చేతకాదు... ఎందుకు పనికి వస్తావు?..."అన్నాడు. ఆ మాటలు పదునైన చాకులా బాధించాయి కృష్ణారావుని.

"ఎవరిపోలిక వచ్చింది రా నీకు...ఇటు నావైపు గానీ,అటుమీ అమ్మవైపుగానీ ఇంతపొట్టివాళ్లులేరు..."అన్నాడు గంభీరమూర్తి.

"పొట్టిగా వుండటం నా తప్పుకాదు. నన్ను అలా 'పొట్టివాడా' అని పిలవకండి. అలా పిల్చినంత మాత్రాన నేను పొడుగు పెరగను సరికదా...నాకు ఏడుపు వస్తుంది. అంటూ చెప్పి అక్కడ్నుంచి విసురుగా వెళ్లిపోయాడు కృష్ణారావు.

కొడుకు వైపు వింతగా చూసేడు గంభీరమూర్తి.

వాడు నిజంగా బాధపడుతున్నాడా?.. వారం రోజులతర్వాత ఒక సాయంత్రం కృష్ణారావుని దగ్గర కూర్చోబెట్టుకుని లెక్కలు చెప్తున్నాడు గంభీరమూర్తి.

అప్పుడే ఎవరో పెద్ద మనిషి వచ్చాడు.

"నమస్కారం...నాపేరు అర్జునరావు...మీరేనా కృష్ణారావు తండ్రి?"అడిగేడు ఆయన.

"అవును...నేనే...నమస్కారం...కూర్చోండి. ఎవరు మీరు? అన్నాడు గంభీరమూర్తి.

"స్కూల్లో ఈ రోజు మీఅబ్బాయి మావాడిని రాయివిసురుకుని కొట్టాడు. బాగా గాయమైంది. కుట్లు వేయించవల్సివచ్చింది. ఆ విషయం మాట్లాడాలని వచ్చాను ..." అన్నాడు అర్జునరావు.

"ఏరా...నిజమేనా?" గద్దించేడు గంభీరమూర్తి.

కృష్ణారావు తలవంచుకున్నాడు.

"చిన్నపిల్లలు ఏదో కొట్టుకుంటారు. మళ్లీ కలిసిపోతారు. దాన్ని గురించి మనం పెద్దగా పట్టించుకోరాదు. కానీ...ఈరోజు జరిగింది చిన్న విషయంకాదు తేలిగ్గా తీసుకోవాల్సింది అసలేకాదు. మీఅబ్బాయిలో ఇంత రాక్షసత్వం ఎలా పుట్టుకువచ్చిందో అర్థం కావటం లేదు. విషయం అంతా తెలుసుకోవాలని వచ్చాను." అన్నాడు అర్జునరావు.

గంభీరమూర్తి ఏదో చెప్పబోతుంటే కృష్ణారావు కల్పించుకున్నాడు.

"ఆ సమయంలో నన్ను రాక్షసుడిగా చేసింది మీ అబ్బాయే...జరిగిన దానికి నేనూ బాధపడుతున్నాను. అంత కర్కశత్వం పనికి రాదని నేనూ అనుకున్నాను..." అర్జునరావు భృకుటి ముడిపడింది. చిన్నకుర్రాడు చెప్పిన జవాబు లాలేదు అది. ఎంతో అనుభవం సంపాదించుకున్న ఒక పెద్దమనిషి మాట్లాడుతున్నట్లు వుంది.

"అంటే..."

గొంతుసవరించుకుని కృష్ణారావు ‌ న్నాడు.

"పదిమందిలో మీఅబ్బాయి నా పొన్ని ఎత్తి చూపించాడు. నన్ను పొట్టోడా. ంటూ గేలిచేశాడు. అలా అనవద్దని నేను తిమాలాను. అది నాచేతకాని తనంగా ంచి మరింతగా విజృంభించేడు. దాంతోనాలో వేశం పొంగింది. ఏం చేస్తున్నానో కూడా ఆ చించకుండా రాయి ఎత్తి విసిరాను. ఆ ర్వాత భయం వేసి అక్కడ్నించి పారిపోయే..."

ఒక్క నిమషం ఎవ్వరూ మాట్లా దు.

"నువ్వు..నువ్వు నిజమే చెప్తున్నావ బాబూ..." అడిగేడు అర్జునరావు.

"నేను అబద్ధం చెప్పటం లేదు.. న్నాడు కృష్ణారావు స్థిరంగా.

కృష్ణారావు చెప్పిన జవాబు అర్జు రావుని ముగ్ధుడిని చేసింది. వాడికళ్లలో యితీ స్పష్టమైంది. పైగా వాడి పొట్టితనం అతని మనసులో జాలి కల్గించింది. మ నువుగా అన్నాడు అర్జునరావు

"నీ మాటలు నమ్ముతున్నాను బూ..నీ పొట్టితనం గురించి అసహ్యంగా మాట్లా నీలో ఆవేశం కల్గించడం మావాడు చేసి తప్పు. నిన్ను చూడకముందు , నీమాటల వినక ముందూ నువ్వే ఆకతాయివని అనుక నీకు బుద్ధి చెప్పా లన్న వచ్చాను. బుద్ధి చెప్ప ల్సింది మాఅబ్బాయికే..."

గంభీరమూర్తి ఆశ్చర్యంగా చూ సు అర్జునరావు వంక.

"అలా అనకండి..మావాడిది కూడా తప్పువుంది.."అన్నాడు.

"అవును..నేను ఒప్పుకుంటున్నాను కదా.."అన్నాడు కృష్ణారావు.

కృష్ణారావు వంక మెచ్చుకోలు చూ టు అర్జునరావు.

మరికాస్సేపు వుండి వెళ్లిపోయా

కృష్ణారావు వివేకం కోల్పోయి వేశంలో ఆలోచనచంపుకుని స్కూల్లో చెడ్డ దన్న పేరు సంపాదించుకున్నాడు మరొక సారి.

క్లాసులో కృష్ణారావు ముందు బెంచీలో కూర్చుంటాడు. వెనుక కూర్చుంటే బ్లాక్‌బోర్డు కనపడదు. కనుక టీచరే ఆ ఏర్పాటు చేశాడు. జ్వరం వచ్చినందువల్ల నాలుగు రోజులు స్కూలుకి వెళ్లలేదు. ఆసమయంలో ఆ సీటు ఖాళీగా వుంది కదా అని రెండో బెంచీలో కూర్చునే కుర్రాడు ఒకడు ఆ సీట్లోకి మారేడు. జ్వరం తగ్గిన తర్వాత ఆలస్యంగా స్కూలుకి వెళ్లిన కృష్ణారావు తన చోట్లో మరొకడు కూర్చోడం చూసి రెండో బెంచీలో ఖాళీచోట్లో కూర్చున్నాడు . బోర్డుమీద రాస్తున్నది కన్పించకపోయినా క్లాసుజరుగుతోంది కదా అని సరిపెట్టుకున్నాడు. క్లాసు అయిపోగానే తన అసలు చోట్లో కూర్చున్న వాడి దగ్గరకు వెళ్లి

"నాసీటు ఇచ్చెయ్యి..నీ సీట్లోకి వెళ్లిపో.."అన్నాడు.

"ఏం..ఇక్కడే నువ్వు కూర్చోవాలని రూలా?..ఈ సీటునాదే..నువ్వువెళ్లి వెనుక కూర్చో.."అన్నాడు ఆ కుర్రాడు.

కృష్ణారావుకి కోపం వచ్చినా తమాయించుకుని.

"నేను ఇక్కడే కూర్చుంటాను..నీ సీట్లోకి నువ్వు వెళ్లు.."అన్నాడు.

"నేను వెళ్లను..నువ్వే వెళ్లు.."

"అక్కడ కూర్చుంటే నాకు కనపడదు."

"అయితే ఇంటికి పోరా పొట్టివెధవా.."అన్నాడు ఆ కుర్రాడు నవ్వుతూ.

అంతే..పుండుమీద కారం జల్లినట్లు అయ్యింది కృష్ణారావుకి.

బలం ఉపయోగించి ఆ కుర్రాడిని నేలమీదకు ఈడ్చి పడేశాడు. గట్టిగా కొట్టాడు. అప్పుడే రెండో పిరియడ్ టీచరు రావడం చూసి ఆ కుర్రాడు ఏడుపు మొదలు పెట్టాడు.

"ఏమిటి గొడవ.."గద్దించేడు టీచర్.

దెబ్బలుతినిన కుర్రవాడు ఏడుస్తూనే చెప్పాడు.

"సార్..మీరు రావటం లేదని వీడిసీట్లో కూర్చున్నాను సార్..ఆలస్యంగా వచ్చి నన్ను లెమ్మంటూ గొడవ చేశాడు. ఈ పిరియడ్ అయిపోయేక నేను లేచి నా సీట్లోకి వెళ్తానని అంటున్నా వినకుండా నన్ను బలవంతంగా క్రిందపడేసి..' "

ఆజవాబుకి కృష్ణారావు ఆశ్చర్యపోయాడు.


అబద్ధం అన్నది నిజం కంటే రుచిగా వుంటుంది. ఆ టీచర్ ఇక నిజానిజాలు విచారించకుండా బెత్తంతో కృష్ణారావును ఇష్టం వచ్చినట్లు కొట్టాడు.

ఏరా..ఏదో పొట్టివాడివని ఇన్నాళ్లూ నీపట్ల జాలిగా వుంటూ వచ్చాను. ఈ రోజు నీ మొండితనం బయటపడింది. ఇలాగైతే భవిష్యత్తులో కష్టాలు పడతావురా వెధవా..పొట్టివాడికి పుట్టెడు బుద్ధులు అన్నారు కానీ పొట్టివాడికి పుట్టెడు పాడుబుద్ధులనాలి నిన్ను చూసి..."అన్నాడు టీచర్.

కృష్ణారావు కళ్ళల్లో నీళ్లు తిరిగాయి అందుకు కారణం. అతని శరీరం మీద టీచర్ కొట్టిన బెత్తం దెబ్బలు కావు..అదని మనసుమీద ములుకుల్లాంటి మాటలతో ఆ టీచరు కన్పించకుండా కొట్టినదెబ్బలు.....

ఆరోజువాడు మనసులో గట్టిగా నిర్ణయించుకున్నాడు..ఇకముందు ఎవరు, ఎన్నిరకలుగా తనకు అన్యాయం చేసినా, గేలిచేస్తూ మాట్లాడినా తను ఆవేశం కోల్పోడు..పెదవి కదపడు.

సంవత్సరాలు గడిచిపోయాయి. కొద్దిగా పెరిగేడు కానీ అది వయసుతో పోలిస్తే తక్కువే.



గంభీరమూర్తి కొడుకుని వైద్యులకు చూపిం చారు కానీ లాభం లేదన్నారు ఇప్పుడు అతను ఉద్యోగం చేస్తున్నాడు.

* * *

అతని తోటి ఉద్యోగులకు కూడా అతని పొట్టితనం పెద్ద చర్చనీయాంశం. అడపా దడపా ఆ కబుర్లు ఇతని చెవిలో పడుతుంటాయి కానీ బాధపడడు. పట్టించుకోడు.

మనసులో మాత్రం తరుచు అనుకుంటాడు.

హు-వీళ్లంతా ఎందుకు తన మనస్సుకే ఆడుకుంటున్నారా? తను వాళ్లకు ఏహానీ చెయ్యకపోయినా తన జోలికి ఎందుకు వస్తారు? పొట్టిగా వుండటం నాతప్పు ఎలా అవుతుంది? పెద్దపని చేసినపుడు వాడిని 'పెద్దవాడు' అని లోకం పిలిస్తే అతడు అందుకు బాధపడకూడదు. ఎందుకంటే ఈ 'చెడు' అన్నది తప్పు కనుక తనని 'పొట్టివాడు' అని పిలిస్తే బాధపడరా ఎలా వుంటాడు?..ఒకరు బాధలో వుంటే మరొకరికి ఆ బాధలోంచి ఆనందం పుడుతుందా?..ఏమో!"

ఒకరోజు లంచి బ్రేకులో కాంటీన్లోకి అడుగు పెట్టబోతున్న కృష్ణారావు అప్పటికే అక్కడకు చేరుకున్న తన తోటి ఉద్యోగులు తన గురించే ఏదో మాట్లాడు కోవడంతో అక్కడే నిలబడిపోయేడు.

"ఏరా-మన కృష్ణారావు భార్యని మీలో ఎవరైనా చూశారా?"

"ఏం?"

"అహ-అసలు చూశారా అని."

"ఆ-నేను చూశాను గురూ."

"ఎలా వుంటుందిరా..."

"ఫర్వాలేదు-అందంగానే వుంటుంది."


"అబ్బే-అందం గురించి కాదోయ్-మనవాడికంటే పొడుగా లేక పొట్టా అని.'

"అంతపొట్టివాడికి తగిన పొట్టిఅమ్మాయి దొరకడం కష్టం కదా-అందుకే కుదిరిన సంబంధం చేసేసి వుంటారు-ఆ అమ్మాయి ఇతని కంటే పొడుగే."

"అయ్యో పాపం."

"ఇందులో జాలిపడాల్సింది ఏముంది?

"ఎందుకు లేదు-భర్తకన్నా భార్య పొడుగ్గావుంటే ఆమె అధికారం చెలాయిస్తుం



భర్తను బానిసలాగ చూస్తుంది. ఆమెకు మరీ కోపం వస్తే మొగుడు పొట్టి చేతికి అందుతున్నాడు కదా అని నెత్తిమీద మొట్టుతుంటుంది."పొడుగ్గా వున్న భార్యతో కాపురం చెయ్యడం కష్టం."

"అయితే కృష్ణారావు కి అన్నీ కష్టాలే అన్నమాట."

"అన్నమాట కాదు-అది ఉన్నమాటే భాయ్."

"అయ్యో పాపం-అతన్ని చూస్తే జాలికలుగుతోంది."

కేంటీన్లోకి అడుగుపెట్టేడు కృష్ణారావు. అతన్ని చూడగానే అందరూ టాపిక్ మార్చేశారు అతను కోపం తెచ్చుకోలేదు.ఆవేశపడలేదు.

అసలు ఏమీ జరగనట్లే వుండి పోయేడు. కాఫీ తాగుతూ మాత్రం బాగా ఆలోచించేడు. 'ఎంత చిత్రమైంది లోకం..సమయం గడవటం తమాత్రాన తోటి వారిమీద బురదజల్లుతూ ఆనందించాలని ఎందుకు అనుకుంటారు మనుషులు..చిలవలు పలవలుగా ఊహించి చెప్పలు కొరుక్కోవడం వల్ల ఏం ఆనందం కలుగుతుంది వాళ్లకు? తనకు ఇంకా పెళ్లి కాలేదు ..బహుశా చేసుకోడు కూడా..తన భార్య పొడుగ్గా వుందనీ, ఆమెవల్ల తను కష్టాలు పడుతున్నాడనీ, ఆమెను ఆ ప్రబుద్ధుడెవరో చూశాడనీ..

ఎందుకీ అభూత కల్పనలు?..హూ-వీళ్లు మనుషులు కాదు-బలహీనతల్ని బలి చేస్తున్న రాక్షసులు..

చిన్నగా మూలిగేడు.

'అనుకోనీ-ఇంకా ఏమైనా కూడా కల్పించుకోనీ-అందులో వాళ్లకు సుఖం కనపడితే తను ఎందుకు అడ్డు రావాలి?

అక్కడ్నుంచి తిన్నగా వచ్చి తనసీట్లో కూర్చున్నాడు.

కూర్చున్నా ఏదో తేడా కన్పించింది. కుర్చీలో వుండవల్సిన స్పాంజిసీటులేదు టేబుల్ అందటం లేదని తను స్వయంగా కొని తెచ్చుకున్నాడు ఆ స్పాంజిసీటు

తనను ఏడ్పించడానికి ఎవరో దాచేసి వుంటారు! ఆ విషయం గురించి రంకెలు వెయ్యదల్చుకోలేదు. ఆవేశపడదల్చుకోలేదు. లేచి నిలబడి పనిచేసుకోసాగాడు. అది చూసి కొందరు ఆశ్చర్యపడి కారణం అడిగితే "ఏం లేదు." అన్నాడు. సాయంత్రం దాకా అలా నిలబడే పని చేశాడు.

ఆ మర్నాడు అతను ఆఫీసుకి వచ్చేసరికి సీట్లో ఆ స్పాంజి వుంది.

చిన్నగా నవ్వుకున్నాడు.

ఒకవారం తర్వాత మరో సంఘటన జరిగింది. దానిక్కూడా అతను బాధపడలేదు. ఆ సెక్షనులో పెద్ద అల్మైరావుంది. అందులో కొన్ని ముఖ్యమైన పాత ఫైల్సు వుంచుతారు.

ఆరోజు కృష్ణారావుకి ఒక ఫైలు కావల్సి వచ్చింది.

దాని గురించి అడిగితే సెక్షన్ ఆఫీసరు ఆ అల్మైరా చూపించి అందులోంచి తీసుకో అన్నాడు.

అన్ని అరలూ వెతికాడు పైరెండూ తప్ప.

"అందులో ఆఫైలు లేదు." కృష్ణారావు.

"పై అరలో వుంది." అని జవాబు చె పని చేసుకోసాగారు సెక్షనాఫీసరు

ఆ అర అందటం లేదు వ్యూనని పి చెప్పాలనుకుంటే వారు లేరు.

"నాకు అందటం లేదు. మీలో ఎవరై కొంచెం చూసి ఇస్తారా?" అని అడగా అనుకున్నారు గాని ఎందుకో ఆ మాటలు టికి రాలేదు. ఏదో అభిమానం అడ్డు వచ్చి

అటు, ఇటు చూసేరు. ఒకపాత స్టూ కనపడింది

దాని కాలు ఒకటి సరిగ్గాలేదు. 'ఏ దులే.' అనుకుని ఆ స్టూలు జరు పు దానిమీద ఎక్కి ఫైలు వెతకసాగేరు.

'ధబ్.' అన్న చప్పుడు అయ్యింది. అంద అటు చూసేరు.

స్టూలు తిరగబడింది. కృష్ణారావు నేలపై పడిపోయేరు.

అందరూ అతని వంక చూసి పక నవ్వేరు.

"ఈ మరుగుజ్జు మహాశయులతో మహా నుమా."అన్నారు సెక్షనాఫీసరు న వ్వుతు

అదో జోకులా భావించి అందరూ వ నవ్వేరు.

కృష్ణారావు స్వయంగా లేవాలని ప్రయత్ చాడు కానీ మోకాలు మీద దెబ్బ త గలడ లేవలేకపోయాడు.

అది చూసి ఏ ఒక్కరూ కూడా అత పైకి లేపేందుకు ముందుకు రాలేదు.

ఆ సమయంలో.ఆసమయంలో.ఒక వ ఆ సెక్షన్లోకి ప్రవేశించి చేయూత ఇచ్చి అత న్ని పైకి లేపాడు.

"థాంక్యూసార్.."అన్నాడు చిన్నగా.

ఆయన్ని అక్కడ చూడగానే సెక్షన్లో అందరూ గౌరవంతో లేచి నిలబడ్డారు. ఆయన కరుణాకరంగారు..ఆఫీసు మేనేజర్!

తన ఛాంబర్లోంచి బయటకు ఎక్కడికో వెళ్తూ, సెక్షన్లో వినపడుతున్న నవ్వులు విని విషయం తెలుసుకుందామని వచ్చి, జరిగినది గ్రహించి కృష్ణారావును లేవదీశాడు.

ఆయన వయస్సు యాభై.స్వతహాగా మంచి మనిషి. కష్టాల్లో వున్నవాళ్లను ఆదుకోవడం. ఆయన అలవాటు. ఎంతోమంది ఆయన్ని దయాసాగరుడని పొగుడుతారు. తనను చూసి నిలబడిన స్టాఫ్‌ని కూర్చోమని సైగ చేశాడు.

"మీరు నాకు మర్యాద ఎందుకు ఇస్తున్నారో నాకు తెల్సు.నేను మీకు 'బాస్'ని కనుక.రేపు నేను రిటైర్ అయ్యాక నేను ఎవరో తెలియనట్లు మీర ప్రవర్తించినా ఆశ్చర్యపోను. ఎందుకంటే నాదృష్టిలో మీరంతా దానవులు. తోటి ఉద్యోగి పడిపోతే లేవదియ్యాలన్న ఇంగితం కూడా లేకుండా అతని అసహాయస్థితికి మీరంతా నవ్వుతున్నారు.' మిమ్మల్ని చూసి నేను సిగ్గుపడుతున్నాను.." అన్నారు

అందరూ తలవంచుకున్నారు.

"ఏం కృష్ణారావు.దెబ్బతగిలిందా?" అంటూ ప్రేమగా అడిగేరు.

"అబ్బే.చిన్నదే.ఫర్వాలేదు.మీ సహాయానికి కృతజ్ఞతలు..."అని రెండు చేతులూ జోడించి నెమ్మదిగా నడుచుకుంటూ తన సీట్లోకి వెళ్లిపోయాడు.

కరుణాకరంగారు కూడా అక్కడ్నుంచి కదిలారు.

ఆ తర్వాత సెక్షనాఫీసరు స్వయంగా అతనికి కావల్సిన ఫైలు తీసుకొచ్చి ఇచ్చాడు. కృష్ణారావ్ పట్ల స్టాఫ్ అంతా కాస్త మంచిగా ప్రవర్తించసాగేరు.

'ఇదంతా ఆఫీసరుగారి ప్రభావం..'అనుకుని ఆయనకు మనసులోనే నమస్కరించాడు. ఒక రోజు ఆఫీసు అయిపోయేకా బస్‌స్టాప్ దగ్గర నిలబడ్డాడు కృష్ణారావు. అప్పుడే ఆరు సంవత్సరాల వయసుగల ఒక పాప రోడ్డు దాటుతూ ఇటు రాసాగింది. వేగంగా వస్తున్న కారునుంచి దూరంగా తప్పుకోవడం కోసం ఆఅమ్మాయి పరుగున వచ్చింది. అలా పరుగు తియ్యడంలో ఆమెకారు బారినుంచి తప్పుకుంది కానీ రోడ్డు పక్కగా కాలుజారి పడిపోయింది. ఆమెమోకాలు చెక్కుకు పోయి రక్తం కారడం గమనించాడు కృష్ణారావు.

"అమ్మా.." అంటూ బాధగా ఆ పాప మూల్గడం విన్నాడు కృష్ణారావు మనసు కరిగిపోయింది. నెమ్మదిగా పాపను సమీపించి ఆమెకు చేయూత ఇచ్చి పైకి లేవదీశాడు. ఆతర్వాత జేబులోంచి రుమాలు తీసి కట్టుకట్టాడు. ఆమె ఆకారుక్రింద పడకుండా ఈ మాత్రం చిన్నదెబ్బతో తప్పించుకోవడం అదృష్టం!

"ఏంపాపా..బాగా నొప్పిగా వుందా?" అడిగేడు.

ఆమెకృష్ణారావు ముఖంలోకి కృతజ్ఞతగా చూసింది.

"ఫర్వాలేదు అంకుల్..థంక్యూ.."అంది.

పక్కనే పడివున్న పుస్తకాలసంచీ ఆమెకు అందించాడు.

"ఏమ్మా..ఇంటికి వెళ్లిపోగలవా?" అడిగేడు.

వెళ్లగలనని తలూపింది. నాలుగు అడుగులు వేసి ఆగిపోయింది.


"కాలు..నొప్పిగావుంది.." అంది.

"పోనీ.రిక్షాలోవెళ్లు."అంటూ సలహా ఇచ్చాడు.

ఆపాప అమాయకంగా ముఖం పెట్టి.

"నాదగ్గర డబ్బులు లేవుగా.."అంది.

ఆపాపతో ఇంకా ఇంకా మాట్లాడాలని అన్పి



స్తోంది. అందుకే స్వయంగా ఆపా పను ిక్షాలో ఇంటిదగ్గర దింపాలని అనుకున్నారు.

"మీ ఇల్లు ఎక్కడ?"

ఆమె చెప్పింది.

ఒక రిక్షా మాట్లాడేడు. ఆమెతో పా తనూ కూర్చున్నారు. రిక్షా కదిలింది.

"నీపేరు ఏమిటి?" అడిగేడు.

"ప్రతిభ."

"అబ్బో..చాలా మంచిపేరు.." మెచ్చుకున్నాడు.

"ఈపేరు మాతాతగారి సెలక్షన్" అంది ఆమెనవ్వుతూ.

రిక్షాలో వెళ్తునంతసేపూ ఆమెతో ఏదోఒకటి మాట్లాడుతూనే వున్నాడు.

పదినిమిషాలు తర్వాత.

"ఇదే మాఇల్లు.." అంది ప్రతిభ. రిక్షా ఆగింది.

ఇద్దరూ దిగేరు. కృష్ణారావు డబ్బులు ఇస్తుంటే.

"మీరు ఇవ్వకండి అంకుల్..ఇంట్లో అడిగిత్తేస్తాను." అంది ప్రతిభ.

చిరునవ్వుతో 'ఫర్వాలేదులే' అన్నాడు.

రిక్షావాడిని పంపేశాక లోపలకు రమ్మని ఆహ్వానించింది ప్రతిభ.

లోపలకు వెళ్లారు.

హాల్లో కూర్చుని, వున్న కరుణాకరంగారిని చూసి ఆశ్చర్యపోయాడు. ఆయనకూ ఆ ఆశ్చర్యంగానే అడిగేరు.

"ఏమిటి కృష్ణారావ్..ఇలా వచ్చావు ప్రతిభకు ఏమైంది.

వివరంగా చెప్పాడు కృష్ణారావు.

"థాంక్స్..నా మనవరాల్ని రక్షించావు.." అన్నారు.

"ఈయన నీకు తెలుసా తాతయ్యా" చాలా మంచివారు..అంది ప్రతిభ.

"అవునమ్మా" నాకు తెలుసు..అన్నారు కరుణాకరంగారు నవ్వుతూ.

"ఆమెను హాస్పిటల్‌కి తీసుకువెళ్లాలేమో." అన్నారు కృష్ణారావు.

కరుణాకరంగారు ఆగాయాన్ని పరీక్షించి అప్పుడే ఇంటికి వచ్చిన తన కూతురు డికి ప్రతిభను అప్పగించి

"నీ కూతురు దార్లోపడి పోతే ఈయనరిక్షాలో తీసుకు వచ్చారు.." అన్నారు.

ఓ ఆఫీసుకు సడెన్‌గా చెక్కింగ్‌కు వచ్చాడో అధికారి. ఆఫీసు స్టాఫ్ అంతా నిద్రపోవటం చూసి అక్కడే కునికిపాట్లు పడుతున్న ప్యూన్‌తో కోపంగా ఇలా అన్నాడు.

"స్టాఫ్ అంతా నిద్రపోతుంటే మీ మేనేజర్ పట్టించుకోవటం లేదేమిటి? వెళ్ళి ఆయన్ని పిలుచుకురా"

ప్యూన్ వెళ్ళి కాసేపటికి వచ్చాడు. "లాభంలేదు సార్ ఆయనను తంతేగాని లేవడం లేదండి"

కె.వి.మధుసూదనరావు.

అతను కూడా కృష్ణారావుకి ధన్యవాదాలు చెప్పి కూతుర్ని స్కూటర్‌మీద హాస్పిటల్‌కు తీసుకు వెళ్లాడు.

"నేను వస్తానండీ.." అన్నాడు కృష్ణారావు.

"ఫర్వాలేదు.. కూర్చో" అన్నారు కరుణాకరంగారు.

ఎదురుచెప్పలేకపోయాడు కృష్ణారావు. ఎంతయినా మేనేజరుగారు కదా!

"కృష్ణారావ్..నీతో ఎన్నాళ్లనుంచో ఒక విషయం చెప్పాలని అనుకుంటున్నాను. అవకాశం దొరకలేదు. ఈరోజు చెప్పనా?" అడిగేరు కరుణాకరంగారు.

"చెప్పండి సార్.." అన్నాడు వినయంగా కృష్ణారావు.

"నీలో ఇన్ఫీరియారిటీ కాంప్లెక్సు వుంది. ఆ విషయం నువ్వు చెప్పకపోయినా నేను గ్రహించాను. నీ ప్రవర్తన బట్టి గమనించాను. అది నువ్వు దూరం చేసుకోవాలి.." మాట్లాడలేదు కృష్ణారావు.

"అప్పుడే నువ్వు ఆనందంగా వుండగలవు. బ్రతుకులో ఉత్సాహం కల్గుతుంది. మనసులో ఏరకమయిన దిగులూ వుండకూడదు. అందుకే చెప్తున్నాను.."

తలవంచుకున్నాడు అతను.

"నువ్వు శారీరకంగా ఎదగకపోవచ్చు, కానీ మనసికంగా నువ్వు చలా ఎదిగావు. అందుకే ఆపదలో ఉన్న నామనవరాల్ని ఆమె ఎవరో తెలియక పోయినా రక్షించావు. ఇంటికి తీసుకొచ్చావు. ఇది నీ మంచితనానికి నిదర్శనం మనిషిగా ఎది గావని చెప్పేందుకు ఒక రుజువు. ఏనుగులాగో అంబోతులాగో శరీరం పెంచుకునే చాలా మంది కంటే నువ్వునయం. నీతో నీతోటి ఉద్యోగులువిరకంగా ప్రవర్తిస్తున్నారో నాకు తెలుసు..వాళ్ల మాటలు పట్టించుకుని నువ్వు కృంగిపోరాదు . సంపూర్ణ మానవత్వం కలిగివున్న నీ మనసు నీ పొట్టితనాన్ని మరిచిపోయేలా చెయ్యాలి. మనిషి దేవతగా మారితే అదే నిజమైన పెరుగుదల..అది నీ స్వంతం. నీభౌతికరూపం అశాశ్వతం.."

నెమ్మదిగా తలెత్తిన కృష్ణారావు కళ్లలో నీళ్లు..

"ఛ..ఏడుస్తున్నావా..అదే నేను వద్దంటున్నది..నీకు ఏంతక్కువని?" అన్నారు కరుణాకరంగారు మృదువుగా.

"లేదు సార్" నేను ఏడ్వటంలేదు. నాజీవితంలో మీలాంటివ్యక్తిని చూడటం ఇదే మొదలు నాకు చిన్నతనం నుంచీ తగిలినవన్నీ ఎదురుదెబ్బలే..మీలాంటి మహానుభావులు నాబాల్యంలో పరిచయం అయివుంటే నాలో ఈ కాంప్లెక్సు పెరిగేది కాదు మీరు నిజంగా కరుణాసాగరులు. ఈ క్షణం నుంచి నేను ప్రతిక్షణం నవ్వుతూ గడిపేస్తాను. నిరాశానిస్పృహలకు తావు ఇయ్యను. నేను మిగతా అందరితో సమానమని భావించుకుంటాను. ఇకముందు ఎన్నడూ కృంగిపోను..ఏ పరుష వాక్యానికీ లొంగిపోను.." అన్నాడు కృష్ణారావు.

"గుడ్..అదే నేను కోరుకునేది.." అన్నారు కరుణాకరంగారు.

జేబులోంచి రూమాలు తీసి కళ్లు తుడుచుకున్నాడు: దీర్ఘంగా శ్వాసవిడిచాడు అతనిలో ఒక కొత్తకాంతి ప్రవేశించింది.

"వస్తాన్ సార్.." అన్నాడు.

"కూర్చో" కాఫీ తాగివెళ్లు..

తల ఊపి కూర్చుండి పోయాడు.

సంభాషణ మార్చి లోకాభిరామాయణం ముచ్చటించసాగేరు కరుణాకరం గారు. ఎంత గొప్ప సత్యం చెప్పారు ఆయన!

ఈ లోకంలో మానసికంగా చాలా మంది మరుగుజ్జులువున్నారు. అలాంటి ఈ మనుషులు ఇంకా ఎదగాలి. ఆరోజు ఎప్పుడు వస్తుందో?!

○